# అరణ్యరోదన

-కె.కె.రఘునందన

"సర్కారు దొరవారికి- అయిలాపురం నివాసి రాములయ్య వ్రాయు విన్నపం. మిమ్మల్ని కలిసి స్వయంగా మొరపెట్టుకుందామనే అనుకున్నా. కానీ మేం తండా విడిచి, రెండొందల మైళ్లదూరంలో వున్న మీ ఆఫీసుకు రావాలంటే చాలా కష్టం. కాస్తో కూస్తో చదువొచ్చు కాబట్టి నా గోడంతా యిలా వెళ్లబోస్కుంటున్నా. అయ్యా! ఈమధ్యన నేను మా సీతమ్మపేట ఏజెన్సీ నుండి నెమలిపల్లి సంత చూస్కుని తిరిగి వెళ్లటం ఆలస్యమైపోయింది. అంతలోనే నాకు కనుచూపు మేరలో 'ఓ పులి' నా వైపే వస్తూంది. అంతే నా ప్రాణాలు పైనే పోయాయి. అలాగే వూపిరి బిగపట్టి వుండిపోయాను. నన్ను వెంటాడి చీల్చి చెండాడుతుందనే అనుకున్నాను. ఇంకా ముందుకి అడుగేస్తూంది.

అయితే అంతలోనే ఏదో లారీ వెలుతురు పడ్డంతో అదికాస్తా పక్కకి తప్పుకుంది. ఈ భూమ్మీద నూకలు మిగలబట్టి బ్రతికిబట్టగట్టాను.

ఎక్కడో అడవిలో తిరగాల్సిన పులి ఇలా రోడ్డు మీద స్వైర విహారం చేయటం మనుషులకెంత ప్రమాదమో మీకు తెలీనిది కాదు. అందువల్ల క్రూరమృగాలు జనావాసాల మధ్యకు రాకుండా చేయటానికి చర్యలు తీసుకుంటారని భావిస్తున్నాను. ఓ సామాన్యుడు వ్రాసాడని నా విన్నపాన్ని బుట్టదాఖలు చేయవద్దు. తక్షణం స్పందిస్తారని నా ఆశ.

ఇట్లు
భవదీయుడు
రాములయ్య"

సాధారణంగా ప్రజల సాధక బాధకాలను గ్రీవెన్స్ సెల్‌లో విన్నవించుకుంటారు. కలెక్టరేట్‌లో ప్రతీ సోమవారం ప్రజాదర్శనం. కలెక్టర్ లేని రోజున సంబంధిత అధికారులు నిర్వహిస్తారు.

లేఖల రూపంలో ఉన్నవాటిలో పరిశీలించి ప్రత్యేకతను సంతరించుకున్నవి, అత్యవసర పరిస్థితిని ప్రస్ఫుటింపచేసేవి కలెక్టర్ ముందు టేబిల్‌పై ఉంచబడతాయి.

క్రొత్తగా కొలువులోకి అడుగుపెట్టాడు కలెక్టర్ విశ్వచైతన్య. అతనికి జిల్లా అంతా అపరిచితం. చదివిన ఉత్తరాల్లో అతన్ని విశేషంగా ఆకర్షించింది ఈ ఉత్తరం.

ఆమధ్య మహానగరాల్లోకి పులులు ప్రవేశించి జనాన్ని భయభ్రాంతులను చేసిన సంఘటనలు అరుదుగా జరిగినా వింత వార్తలుగా మిగిలాయి. మరల ఈ లేఖ ద్వారానే ఈ ప్రస్తావన. రోడ్లమీద క్రూరమృగ సంచారం ఎవరికైనా నరకప్రాయమే!

ఈ సీతమ్మపేట తండా ప్రాంతంలో ఇంత ఘోరంగా పులుల స్వైర విహారం గురించి ఓ సామాన్యుడు తనముందు పెట్టడం విడ్డూరంగా అనిపించింది విశ్వచైతన్యకు.

ఆ లేఖకు స్పందించి ఆలోచించిన మీదట అతని దృష్టిలో జిల్లా అటవీశాఖాధికారి కదిలాడు. వెంటనే హాజరు కమ్మని ఫోన్ చేశాడు.

ఆఘమేఘాల మీద వాలాడు డి.ఎఫ్.వో సాగర్.

"సార్! సాధారణంగా తండాలో పులులు ఉన్నాయనడమేగాని మరి నా ఎరుకలో వాటి జాడలేదు. పైగా ఎవరి నుండి ఫిర్యాదు కూడా లేదు. లేకుంటే జాగ్రత్తపడేవాడిని" విషయం తెలిసాక చేతులు నులుముకుంటూ జవాబిచ్చాడు సాగర్.

"అడవుల్లో తిరగాల్సిన పులులు రోడ్డుమీదకొచ్చాయంటే అది మీ బాధ్యతా రాహిత్యమే! ఎక్కడయినా విచ్చలవిడిగా తిరిగితే వాటిని 'జూ'కి అప్పగించాల్సిన బాధ్యత మీదే."

"సార్! ఈ విషయంలో" సాగర్ గొణిగాడు.

"అదంతా నాకు తెలీదు. మీరు నాకు వెంటనే విచారించి ఓ రిపోర్టు తయారు చేసివ్వాలి" హుకుం జారీ చేశాడు చైతన్య.

ఇదివరలో కలెక్టర్లెవ్వరూ ఇంతలా రగడాయించలేదు. అడవి ఎలా పోయినా ఎవరికివారే యమునా తీరేగా ఉండేవారు. ఎవరయినా టేకుకలప కోసం, తేనెవంటి వాటికోసం ఆ(దే)శించేవారు.కానీ ఇలా ఎవరో రాసిన దానికి ఉద్యోగస్తులను సతాయించటం మాత్రం యిదే ప్రథమం.

డి.ఎఫ్.ఓ. సాగర్ తలొంచుకుని వెళ్ళిపోయాడు.

కలెక్టర్ విశ్వచైతన్యకి మనసు ఉండబట్టలేదు. అసలే ఉడుకురక్తం...సీతమ్మపేట ఏజెన్సీలో అయిలాపురానికి సంబంధించిన ఎమ్మార్వోకి కబురు పెట్టించి రప్పించాడు.

రేపోమాపో రిటైరైపోయే ఎమ్మార్వో సీతారామారావు కలెక్టర్ కూర్చోమన్నా నిలబడే ఉన్నాడు.

"తండాలో గ్రామసభలు నిర్వహిస్తున్నారా!" ఆ ప్రశ్నకు ఎమ్మార్వో ఉలిక్కిపడ్డాడు.

నిజానికి గ్రామసభల కొచ్చే జనం పలుచన..ఉన్నది ఉన్నట్లు చెబితే ఏ గ్రహపాటు దాపురిస్తుందనోనన్న బెంగతోనే "ఆ... ఆ... సభలు జరుగుతున్నాయే" అంటూ సమాధానం యిచ్చాడు సీతారామారావు.

"మరి వాళ్ల సమస్యలు తెలుసుకుంటున్నారా!" నిలదీశాడు కలెక్టర్ చైతన్య.

అంటే బాగుండేది. కానీ ఇలా ఆదేశించి చంపడమా!?


ఓ కలెక్టర్ ఆదేశం అంటే చేతులు దులుపుకోవటం కాదు. విషయ సేకరణ పకడ్బందీగా ఉండాలి.


అలా అనుకున్నదే తడవుగా ఎమ్మార్వో మెదడులో తళుక్కున మెరిసాడు పంచాయితీ కార్యదర్శి.

అతగాడి సెల్‌కి చేసి తన ముందు వాలమన్నాడు.

ఏదో ఇళ్ల ఎంక్వయిరీ ఉండి మధ్యన వచ్చేశాడు సెక్రటరీ త్రినాథ.

అంతావిని- "పులులున్నాయని వినడవే తప్ప వాటి జాడ తెలీదు. రేపోమాపో వెళ్లి సంగతి కనుక్కువస్తాలెండి.." తేలిగ్గా అనేసి కదలబోయాడు త్రినాథ.





"ఆ.. ఎప్పటికప్పుడు తెలుసుకుంటూనే ఉన్నాం. వాళ్లకు ముఖ్యంగా మలేరియా జ్వరాలు వస్తుంటాయి. రహదార్లులేకపోవటం మరో సమస్య...గూడు లేని జనాలు సరేసరి.." వివరంగా చెప్పాడు ఎమ్మార్వో సీతారామారావు.

కలెక్టర్ విశ్వచైతన్య ఎమ్మార్వో మాటల్లో వెలితిని పోల్చుకపోలేదు.

"సరే ఈ ఉత్తరం చదవండి. సమస్య ఏమిటో మీకు అర్థం అవుతుంది" అని ఉత్తరం యిచ్చాడు.

అంతా చదివి భృకుటి ముడిచి - "అయిలాపురం మా ప్రాంతంలోనిదే. పులి విషయం ఎవరూ ఫిర్యాదు చేయలేదే" విస్మయంగా అన్నాడు సీతారామారావు.

"కానీ ఇప్పుడు ఓ అభాగ్యుడు మొరపెట్టుకున్నాడు. అందువల్ల మీరు వెంటనే తండాకు వెళ్లి భోగట్టా చేయండి. మరల ఇటువంటి సమస్య ఉన్నట్లు నా దృష్టికి రాకూడదు" అని హెచ్చరించాడు కలెక్టర్ విశ్వచైతన్య.

ఎవడో అలగావాడు వ్రాసిన ఉత్తరానికి కలెక్టర్ హోదాలో అంతలా స్పందించడం దేనికో అర్థం కావటం లేదు సీతారామారావుకి. పేదవారికి పట్టాలిచ్చే విషయంలోనో, అల్లర్లు, కొట్లాటలు జరుగకుండా చూడమనో, కార్డుల పంపిణీ చేయమనో

అతగాడ్నిపట్టి ఆపి-

"నువ్విలాగ రేపుమాపు అంటూ నాన్చటం కాదు. వెంటనే రేపు తెల్లారేసరికల్లా అయిలాపురంలో వుండాల్సిందే" అని కటువుగా చెప్పి ఎంతకు రావాల్సిందీ చెప్పాడు సీతారామారావు.

సెక్రటరీ మళ్లా ఏదో ఆలోచిస్తూ సణగబోయాడు.

మళ్లీ కసిరాడు ఎమ్మార్వో.

"ఆ ఆ అలాగే..తప్పకుండా...మీ మాట కాదంటానా" తలూపుతూ చెప్పేసి వెళ్లిపోయాడు.

***

సీతమ్మపేట ఏజెన్సీలోకి డి.ఎఫ్.ఓ సాగర్ వస్తున్న భోగట్టా తెలుసుకుని రేంజర్లు, గార్డులు కూడా హడావుడిగా ఉరుకులు పరుగులమీద పరిగెత్తుకొచ్చారు.

"ఇంత హఠాత్తుగా రాకపోదును. కాని పులి అలికిడి అయిందట...కలెక్టర్‌కెవడో ఉత్తరం రాసాడు తనని మింగేయబోయిందంటూ..దాంతో నన్ను పిలిచి అక్షింతలేశాడు.

మన డిపార్టుమెంటు కళ్లు మూసుకుందట..ఇంతకీ మీలో ఎవరికయినా పులి జాడ తెలిసిందా..చూశారా ఎవరయినా.." అని అందరి వంక చూస్తూ ప్రశ్నించాడు సాగర్.

"అబ్బే...మేం అందరం.... ఈ అడవిలో ఎప్పటికప్పుడు తిరుగుతూనే ఉంటాం. అదేం లేదే..." అన్నాడో రేంజర్.

"ఎలుగ్గొడ్డో, వరడో, తోడేలో అయితే మాత్రం మా కళ్ళబడ్డాయి. కానీ పులంటే మాకు తెలీదు" ఓ గార్డు చెప్పాడు.

"పులిగుమ్మని ఓ నీటి గుంట ఉంది. అక్కడికి దాహం తీర్చుకుందికి పులులు వస్తుంటాయని అంటారు తప్ప ఎవరూ చూడలేదు" మరో రేంజర్ అన్నాడు.

"ఈ విషయం మనందరికీ తెలుసునయ్యా! కలెక్టర్ నమ్మేలా లేడు. మనం పులుల్ని పట్టుకుని 'జూ'వారికి అప్పగిస్తే తప్ప ఆయన మనసు కుదుట పడేట్లు లేదు. మనం తండా అంతా తిరక్క తప్పదు" అన్నాడు సాగర్.

తరువాత ఇద్దరుగార్డులు, ముగ్గురు రేంజర్లు కూడా జీపెక్కారు. జీపు అడవి దారంట దూసుకెళ్లింది.

బైనాక్యులర్స్‌తో అడవి పరిసరాలను తడిమాడు సాగర్. అక్కడక్కడా కుందేళ్లు, జింకలు, నక్కలు తప్ప మరేం కానరాలేదు.

తండాలో చాలా గ్రామల దగ్గర ఆగారు.

ముఖ్యంగా అయిలాపురం దగ్గర భోగొట్టా చేశాడు సాగర్!

"రావులయ్యా, ఈడెవరూ నేరు బాబూ! మా సిన్నతనాల్లో పులిని సూసాం తప్ప ఈమద్దెన మాకల్లబడ్నేదు..ఓ వయోవృద్ధుడు" అన్నాడు.

నలుగురూ పోగయ్యారు.

అప్పుడెప్పుడో పులి అరుపు వినిపిస్తే డప్పులు మ్రోగించినట్లు కొందరు చెప్పారు.

డి.ఎఫ్.ఓ. అందరి దగ్గర్నుంచి వివరాలు సేకరించాడు.

అందరూ తిరుగుముఖం పట్టారు.

***

ఎమ్మార్వో సీతారామారావు, సెక్రటరీ త్రినాథను తీసుకుని జీపు ఎక్కాడు.

ఇంకా తెల్లవారకముందే ప్రయాణమవటంతో బితుగ్గానే అనిపించింది వారికి. కాని తప్పనిసరి.

పంచాయితీ కార్యదర్శి త్రినాథకి మహామంటగా ఉంది- ఈ ప్రయాణం. ముళ్లమీద కూచున్నట్లే కూచున్నాడు.

నాలుగు డబ్బులు వెనక వేస్కునే పనులేమైనా అయితే ఎమ్మార్వో వెంట చురుగ్గా కదిలేవాడు.

కానీ ఇటువంటి భోగట్టాలకా తిరుగుడు?! కాదంటే కరిచేలా ఉన్నాడు ఎమ్మార్వో.

అందుకే కుక్కిన పేనల్లే కూచున్నాడు.


అయిలాపురం చేరటంతోటే హడావిడిగా గ్రామసభ ఏర్పాటు చేయటం ఊళ్లో వాళ్లకి తెగ వింతనిపించింది.

ఎమ్మార్వో సీతారామారావు గొంతు విప్పి చెప్పాడు. పేరుపేరునా విచా



## హీరోయిన్‌గా మలైకా

ఇంతకాలం 'ఐటమ్ గాళ్'గా బాలీవుడ్‌లో రాణిస్తున్న మలైకా అరోరా ఇన్నాళ్లకి హీరోయిన్‌గా నటించబోతోందిట. నటుడు సునీల్ శెట్టి నిర్మించబోయే హిందీ సినిమాలో అర్జున్ రాంపల్ సరసన నాయికగా నటించడానికి ఎన్నికైందిట. మలైకా. 'ఛయ ఛయ్యా ఛయ్యా' అంటూ షారుఖ్‌తో 'దిల్‌సే' సినిమాలో డాన్స్ చేసినప్పటి నుంచీ ఆమెకి ఐటమ్ సాంగ్స్ బాగా వచ్చాయి. ఇప్పటికి ఫుల్‌ఫ్లెడ్జ్‌డ్ హీరోయిన్ అవుతోంది.



రించాడు

"గొడ్డు గోదల్ని ఎత్తుకుపోతే అది పులే అనుకోటం తప్ప మాకెరిక నేదయ్యా! మనవెలాగయితే బయపడ్తామో దానికే ఈ మనుసుల అలికిడంటే బెంగే" అన్నాడో పెద్ద తలకాయ.

తామెవరినీ పులి అటకాయించలేదన్నారంతా.

ఎమ్మార్వో చెప్పగా సెక్రటరీ త్రినాథ వారందరి చేత ఓ స్టేట్‌మెంట్ రాయించి. వేలిముద్రలు వేయించి తీసుకున్నాడు.

"అయినా ఆ కలెక్టర్ పిచ్చిగాని ఎవరో ఉత్తరం వ్రాసిందానికి అంతలా కదలిపోవటమెందుకో.." విసుగ్గా అన్నాడు సెక్రటరీ తినాథ.

"కొత్త బిచ్చగాడు పొద్దెరగట్ట.." నవ్వుతూ చెప్పాడు ఎమ్మార్వో.

మన్యం దిగినవే తడవుగా సరాసరి కలెక్టర్ బంగళాకి జీపును పోనిచ్చాడు డ్రైవర్.

కలెక్టర్ దర్శన భాగ్యం కలిగేసరికి రెండు గంటలయింది.

"అయ్యా! తమరు చెప్పిన ప్రకారం సర్వే చేశాం. కానీ ఎవరికీ కనిపించలేదట. పులి గురించి ఏ సమస్య ఎదురవలేదని అంతా చెప్పారు. స్టేట్‌మెంట్ కూడా తీసుకున్నాం" అని ఎమ్మార్వో చెప్పాడు వినయంగా.

సెక్రటరీ దగ్గర కాగితాలు తీస్కుని కలెక్టర్‌కి అందించాడు.

కలెక్టర్ విశ్వచైతన్య వాటిని పరిశీలనగా చూసి - "ఈరోజుతో అయిపోలేదు.

తరచుగా వాకబు చేస్తూ నాకు రిపోర్టు అందిస్తూండాలి..జాగ్రత్త.." ఆదేశించాడు.

ఇంతటితో కుదుట పడవచ్చు అనడానికి లేకుండా మరల సతాయింపు మొదలవటంతో సీతారామారావు గుండెలు పీచుపీచుమన్నాయి.

సెక్రటరీ. త్రినాథయితే మరీను.

ఎమ్మార్వో, సెక్రటరీ అలా వెళ్లారో లేదో యిలా జిల్లా అటవీ శాఖాధికారి సాగర్ హాజరు.

తండా అంతా తిరిగినా సరే తమకు పులి ఉనికి శూన్యమంటూ చెప్పుకొచ్చాడు సాగర్!

తను వ్యవహరించిన తీరునంతా వివరంగా వ్రాసిన కాగితాలను కలెక్టర్‌కు సమర్పించాడు.

వాటిని ఓసారి అటు యిటు తిరగేసి-

"మీ కర్తవ్యం మీరు నిర్వహించారు సరే. కానీ ఇకముందు కూడా అప్రమత్తంగా ఉండాలి..ఏమరుపాటు తగదు" ఇంగ్లీషులో హెచ్చరించి పంపేశాడు కలెక్టర్ విశ్వచైతన్య.

తను ఓ సామాన్యుడి లేఖకు స్పందించటం...అధికారులను హెచ్చరించటం..వాళ్ళు తన ఆదేశాలమేర అప్రమత్తమై విధి నిర్వహణలో లీనమై తనకు వివరాలందించటం...చూస్తుంటే అంతా చిత్రంగా అనిపించింది విశ్వచైతన్యకు.

***

ఆరోజు గ్రీవెన్స్ సెల్. ప్రజలు తమ సాదక బాదకాలను కలెక్టర్‌గారికి విన్నవించుకునే రోజు.

కలెక్టర్ విశ్వచైతన్య తన ఛాంబర్‌లో ఏవో కాగితాలను పరిశీలిస్తున్నాడు. మధ్యమధ్యలో ఫోనులో మాట్లాడుతూ అధికారులను చర్చల నిమిత్తం ఆదేశిస్తున్నాడు.

"సార్! ఎవరో వచ్చి మిమ్మల్ని కలవాలని పట్టుబడుతున్నాడయ్యా. ఎంత చెప్పినా మొండిగా కదలట్లేదు. సమస్య చెప్పమంటే-చెప్పటం లేదు. మీతోనే మాట్లాడతాడట. మరి పంపించమంటారా?" సూపర్నెంటు ఒకాయన వచ్చి చెప్పాడు.

"పంపించండి" చెప్పాడు విశ్వచైతన్య.

సూపర్నెంటు వెళ్ళిన పావుగంటకి పొట్టిగా ఉన్న ఒక ఆసామీ లోనికి భయం భయంగా అడుగుపెట్టాడు.

చెప్పమన్నట్లు చూసినా ఇంకా భీతి వదలనట్లుగా చూస్తుంటే-అక్కడున్న వారిని వెళ్లిపొమ్మన్నట్లు సైగ చేసాడు విశ్వచైతన్య.

వాళ్లలా వెళ్లగానే- "చెప్పు తాతా! ఏమిటి నీ సమస్య.." అనునయంగా అడిగాడు.

"దండాలయ్యా! నాది సింగుపురమయ్యా...! ఈ మద్దెన తవరు పులున్నాదంటూ యిసారించటానికి మావూర్లకి కూడా ఆపీచర్లని అంపించారయ్యా! కానీ పులి, గిలి మమ్మల్ని ఏనాడూ ఎంటాడ్లేదయ్యా! ఆ యిసయవే సెప్పినాం..ఎవుల్నో అడ్డగించినాదని సెబితే తమరే ఆపీచర్లని మా

## కొండతో పెళ్లి

జార్ఖండ్‌లో బోర్డి గ్రామంలో కేశ్వరీదేవి అనే మహిళ కొన్నాళ్లక్రితం ఒక కొండనెక్కుతూ జారిపడి తీవ్రంగా గాయపడిందట. ఆ కొండ దేవత లక్ష్మి తన తల్లిని శపించిందని, అందుకే ఆమె గాయపడిందని ఆమె 16 సంవత్సరాల కొడుకు రాబిన్ భావించి ఆమె శాప విమోచనార్థం ఆ కొండదేవతని పూలతో అలంకరించి ఊరివాళ్ల సమక్షంలో ఘనంగా పెళ్లాడాడు. ఆ పెళ్లికి వచ్చిన 400మంది ఆహ్వానితులకి గొప్పగా విందు భోజనం పెట్టాడట.


## స్టేజిమీద దారుణం

ఇటీవల ఖాట్మండులో ఒక పబ్లిక్ స్టేజిమీద బీహారునుంచి వెళ్లిన జానపద కళాకారులు ప్రదర్శిస్తున్న నాటికలో కథానుసారం ఒక పాత్రధారుడిని ఇంకొక పాత్రధారుడు పిస్టోలుతో కాల్చాలట. 35 సంవత్సరాల ఫణిలాల్ యాదవ్‌కు నిజమైన పిస్టోలు గుండు తగిలి ఆ స్టేజీమీదనే ప్రాణాలు వదిలేసాడట. ఇది పొరపాటో లేక కావాలని చేసారో దర్యాప్తు చేస్తున్నారు.

## డబ్బులేని శ్రీమంతుడు

అమెరికాలోని ఆండ్రూకార్నీ అనే అతను గొప్ప శ్రీమంతుడేగానీ తన జేబులో ఎప్పుడూ డబ్బు పెట్టుకుని ఎక్కడికీ వెళ్లేవాడు కాదు. ఒకసారి లండన్ వెళ్లినప్పుడు రైలు టిక్కెట్‌కి కావాల్సిన డబ్బు అతని జేబులో లేకపోతే రైల్వేవారు అతన్ని కిందకి దింపేసారుట.

-తటవర్తి




తండాలోకి తోల్నారంట...సాలా సంతోసం...కానీ అయ్యా! మాకు పులి బాద కంటే..ఓ మనిసి బాదే ఏదిత్తున్నాదయ్యా! ఆడు మనిసి కాదయా, మృగం..మమ్మల్ని నిలువునా దోస్కుంటూ మా బతుకుల్తో సెలగాట మాడుకుంటున్న గూండాగోడయ్యా! ఆడే నాగరాజు గోడు. ఆడికో ముటా వున్నాది. అడవిలో కాయా కసవు మాక్కాకుండా సేత్తూ ఎత్తుకుపోతన్నా డయ్యా! మా యిల్లల్లో నదరుగా కన్పించే ఆడకూతుల్ల మానాల్ని దోస్కుం టున్నాడయ్యా!

ఆల్లముటాకి అడ్డు, అపునేదయ్యా! ఈ అడవిలో ఆల్లదే పెత్తనం. ఎవుడూ ఆడికి ఎదుర్తిరగడు. అలాటి నాగరాజు గోడిని నిలువునా సీరీసినా పాపం నేదయ్యా! ఎవురికి సెప్పుకున్నా పట్టించుకోటం నేదయ్యా! ఆడు పులికంటే పెమాదవయ్యా! ఆడి పీడ యిరగడయ్యేలా సెయ్యండయ్యా! మీకు పున్నెవుంటుంది'' అంటూ బావురుమన్నాడు దండాసి అన్న ఆ గిరి జనుడు.



## రజనీ సరసన దీపిక?

శంకర్ కొత్త చిత్రం 'రోబో'లో హీరో ఎవరూ అనే దానికి సస్పెన్స్ విడి పోయినట్టే కనిపిస్తోంది. 'శివాజీ'తో సంచలనం సృష్టించిన రజనీ-శంకర్ కాంబినేషన్‌లోనే 'రోబో' రాబోతోందని తాజా సమాచారం. ఇందులో హీరోయిన్‌గా బాలీవుడ్ క్రేజీ హీరోయిన్ దీపికా పదుకొనేని నటింపజేయా లని అనుకుంటున్నట్టు కూడా తెలుస్తోంది. ఇదే నిజమైతే ఈ చిత్రం మీద మరింత క్రేజ్ ఏర్పడడం ఖాయం.




అతని మనోవేదనను అర్థం చేసుకుని సముదాయించాడు విశ్వచైతన్య. నాగరాజు ముఠాను మట్టుబెట్టి, గిరిజనులకు న్యాయం చేస్తానని హామీ యిచ్చి పంపేశాడు.

కలెక్టర్ విశ్వచైతన్య మస్తిష్కంలో ఆలోచన భ్రమణం. పూర్వాపరాలు తెలుసుకునేందుకు వెంటనే జిల్లా ఎస్.పి.ని పిలిచాడు.

సమాచారం అందుకోగానే ఎస్.పి. వసుదేవ్ వాలాడు.

"సీతమ్మ పేట ఏజెన్సీలో సింగుపురం తండాలో వున్నవారి మానప్రాణా లకి రక్షణ లేకుండా పోతోందని..అడవిలో పుత్పత్తులను కూడా వారికి చెంద కుండా చేస్తున్నారని, దీనికంతటికీ నాగరాజనే వాడి ముఠా కారణమని తెలి సింది. దీని గురించి మీనుండి వివరణ కావాలి'' అంటూ పరీక్షగా చూశాడు విశ్వచైతన్య.

"సార్! నేను కూడా మీలాగే ఈ ప్రాంతానికి క్రొత్త..ఆ జ్యూరిస్ డిక్షన్‌లో నున్న ఎస్.ఐని అడుగుతా..కాస్త సమయం యివ్వండి'' అని అభ్యర్థించాడు వసుదేవ్.

అతనలా చెప్పి వెళ్లినా విశ్వచైతన్యకి వెంటవెంటనే వివరాలు సేకరించా లన్న కుతూహలం ఆవహించింది.

డి.ఎఫ్.ఓ.కి ఫోన్ చేశాడు.

ఏం కొంపలంటున్నాయోనని ఆఘమేఘాల మీద దిగబడ్డాడు సాగర్.

"పులిగురించా సార్. అదీ..'' నోరిప్పబోయాడు.

"కాదు పులికంటే ప్రమాదమైన మనిషి గురించి. నాగరాజు, వాడి ముఠా అడవిని దోచుకుంటున్నారని తెలిసింది. మీరేం చేస్తున్నారు..'' ఆగ్రహంగా అన్నాడు విశ్వచైతన్య.

"నా డ్యూటీ నేను సవ్యంగానే..'' బుర్రగోక్కుంటూ అన్నాడు సాగర్.

"అంటే అడ్డదారిలో కలప దాటవేస్తుంటే చూడ్డమా!''

"అది కాద్సార్..''

"ఏది కాదు. గిరిజనులకు చెందాల్సిన వాటిని అడవి దాటిస్తున్నాడట. గట్టి నిఘా ఏర్పాటు చేసి జైల్లో తోయాలని తెలీదూ..'' మందలించాడు.

సాగర్ మూగాడయ్యాడు.

"ఈ విషయంలో నాకు సమగ్రమైన రిపోర్టు యివ్వాలి. వాడిని అడ్డు కుని, గిరిజనులకు న్యాయం చేయండి'' హుకుం జారీ చేశాడు.

కలెక్టర్ విశ్వచైతన్య బుర్రంతా వేడెక్కిపోయింది.

ఎమ్మార్వోని, ఎస్సైని హాజరు పరచమని పి.ఏకి చెప్పాడు.

ఆ సాయంత్రానికి వాళ్లు సిద్ధం.

"అడవిలో తిరిగే నాగరాజు ముఠా గురించి మీకు తెలుసా..''

ఆ పేరు వినటంతోటే అదిరాడు ఎస్సై.

"ఆ..ఆ..తెలుసు''

"మరి తెలిసి..వాడు చేసే అరాచకాలను అడ్డుకోలేదేం? చోద్యం చూస్తు న్నావా?!''

"అబ్బే! లేదు. మరి'' నాన్చాడు ఎస్సై.

"వాడు రాక్షసుడిలా ప్రవర్తిస్తుంటే అరెస్టు చేసి సెల్‌లో పడేయద్దూ!''

"కరక్టేకాని సాక్ష్యాధారాల్లేవు సార్. రిపోర్టివ్వటానికి ఎవరూ ముందుకి రారు సార్! పైగా రాజకీయంగా పలుకుబడి ఉన్నవాడు'' చేతులు నలుపు కుంటూ అన్నాడు ఎస్సై.

"ఆపండాపండి. నాకదంతా తెలీదు. ఆ గూండాను వదలటానికి వీల్లేదు'' అని యస్సైని పంపేశాడు.

అప్పుడు ఎమ్మార్వో వైపు చూసి- "మీరు రేపుదయమే వెళ్లి-గిరిజనుల నుండి ఫిర్యాదులు సేకరించండి. సాధక బాధకాలను అడిగి తెలుసుకోండి. ఆ నాగరాజు ముఠాను ఎలాగయినా సరే అడ్డుకోవాలి'' అన్నాడు విశ్వచై

తన్య ఆవేశంగా.

"సార్! మీ మాటకి అడ్డొస్తున్నాననుకోకండి. కానీ నాగరాజు పులికంటే ప్రమాదం సార్!" భీతిగా అన్నాడు ఎమ్మార్వో సీతారామారావు.

కలెక్టర్ విశ్వచైతన్య కోపం తారాస్థాయినంటింది.

"నో..నాకెటువంటి సంజాయిషీలు యివ్వద్దు. వెంటనే నే చెప్పిన పని చేయండి..." అంటూ పంపేశాడు.

కలెక్టర్ విశ్వచైతన్యకి అగమ్యంగా ఉంది.

ఈ జిల్లాలో అడుగుపెట్టిన తొలిసారే గిరిజనులకు జరిగే అన్యాయాలను ఎదుర్కోవటానికి సిద్ధపడుతున్నాడు.

కానీ వాళ్లంతా ఎందుకో నీరుగారినట్లు మాట్లాడుతున్నారు.

ఎలాగయినా సరే గిరిజనులకు న్యాయం చేయాలి. అదే ఆశయంతో ఉన్నాడు విశ్వచైతన్య.

అతనా ఆలోచనలలో ఉండగానే హైదరాబాద్ వెళ్లవలసి వచ్చింది.

***

పదిరోజుల తరువాత తిరిగి వచ్చాడు

నాగరాజు ముఠా గురించిన సమాచారం ఏ ఒక్కరూ యివ్వలేదు. ఎవరినుండి ఎటువంటి జవాబు లేదు.

ఒక జిల్లాకు కలెక్టర్‌గా తను జారీ చేసిన ఆదేశాలను ఇంత తేలిగ్గా తీసుకుంటారనుకోలేదు.

నిర్లక్ష్యంగా ప్రవర్తిస్తారనుకోలేదు.

ఎస్.పి, ఎమ్మార్వో, డి.ఎఫ్.ఒ., ఎస్సై వీళ్ళందరికీ మెమోలు పంపించాడు. కాల్ చేయించాడు.

అయితే వాళ్ళంతా సెలవుల్లో వున్నారుట.

కలెక్టర్ విశ్వచైతన్యకిది తీరని అవమానంగా అనిపించింది.

తన క్రిందనున్న యంత్రాంగాన్ని వినియోగించి సమస్య పరిష్కరించాలనుకున్నాడు.

కానీ ప్రయత్నం విఫల దిశలో సాగుతోంది.

కలెక్టర్‌గా తనకున్న అధికారాలు పుష్కలం. ఎలాగయినా ఆ నాగరాజు భరతం పట్టాలి.

అందుకై తన శక్తియుక్తులన్నీ శాయశక్తులా ఒడ్డాలి.

పులిరోడ్డుమీద కొచ్చి తనని కబళించబోయిందని ఎవరో రాస్తే తను అధికారులను హడలెత్తించి ఆజ్ఞలు జారీ చేసాడు. వాళ్లు కూడా తక్షణం స్పందించి పరుగులెత్తారు.

వారి విధులను ఉల్లంఘించక చక్కగా నిర్వహించి తనకు సహకరించారు.

మరి ఈరోజు- ఓ మనిషి క్రూరమృగం కంటే హీనంగా గిరిజనుల సంపదను దోచుకోవటమే కాక, స్త్రీల మానాలను కబళిస్తున్నాడని ఓ అభాగ్యుడు మొరపెట్టుకుంటే తను స్పందించి అధికారులను సంసిద్ధం చేశాడు.

అయినా వాళ్లెవరూ ముందడుగేయలేదు.

పులివిషయంలో భయపడని వాళ్లంతా ఓ మనిషికి భయపడుతున్నారు. అదే వింత!

ఆ సాయంత్రమే ఫ్యాక్స్ మెసేజ్‌లో ఆ ఉత్తర్వులు అందుకున్న కలెక్టర్ విశ్వచైతన్య బరువయిన నిట్టూర్పు విడిచాడు.

అప్పుడే సరిగ్గా సెల్ మ్రోగింది.

"నేనయ్యా కుర్రకలెక్టరూ! మంత్రి చెన్నయ్యని. చూశావా? నువ్వేదో మొనగాడివనుకున్నావు. నీ అధికారం ఎంత ఉపయోగించినా సరే నా మనిషి నాగరాజు మీద ఈగ వాలలేదు. నువ్వు ఎంత ఆదేశాలు జారీ చేసినా ఆ ఛాయలకే పోకుండా అధికార్లందరి చేత సెలవులు పెట్టించి ఊళ్లకి పంపినా..నీ ఉడుకు రక్తంతో మరో అడుగు ముందు కెయ్యకుండా నిన్ను బదిలీ చేయించా. ఇంక మాదే రాజ్యం. ఆమధ్య పులి గిలి అంటూ ఎవడో కోన్‌కిస్కాగాడు ఉత్తరం రాస్తే దానికే పెద్ద ఎత్తున పరుగులెత్తించావట. కానీ, ఏ పులి రాలేదు నాయనా..ఇప్పుడూ అదే పద్ధతిలో మా 'నాగు'మీద కన్నేసావు. అందుకే దెబ్బతిన్నావు. జాగ్రత్త క్షేమంగా వెళ్లి కొత్తజాగాలో జాయినైపో.." ఫోన్ కట్ అయింది.

కలెక్టర్ విశ్వచైతన్య చేతిలో బదిలీ ఉత్తర్వులు గాలికి రెపరెపలాడుతుంటే విహ్వలంగా నవ్వుతున్నట్లనిపించింది.

అతని ముఖంలో నీలినీడలు విస్తృతంగా వ్యాపించాయి.

★

## నాగరికుని నిజాయితీ

అమెరికాలోని సాల్ట్‌లేక్ సిటీలో స్టేట్ ఫైనాన్స్‌వారు ఎవరికో పంపాల్సిన 2.2 మిలియన్ డాలర్ల ప్రావిడెంట్ ఫండ్ చెక్కుని పొరపాటున జెర్రీఫ్లైకా అనే అతనికి పంపారుట. ముందు ఆ చెక్కుని మార్చుకుందామనుకున్నా ఆ పొరపాటువల్ల ఏ ఉద్యోగి అయినా చిక్కుల్లో పడతాడని గ్రహించి దాన్ని ఆ ఆఫీసుకు పట్టుకువెళ్లి తిరిగి ఇచ్చేసాడుట.

## ఒకే షిప్టులో తొమ్మిదిమంది పిల్లలు

విస్కాన్సిన్‌లో గుండెర్సన్ దెరాన్ మెడికల్ సెంటర్‌లో కెన్నెత్ మెర్కిట్స్ అనే డాక్టర్ 19 సంవత్సరాలుగా పురుడు పోస్తున్నాడు. ఎప్పుడో ఒకటి రెండుసార్లు కవలలు పుట్టడం జరిగిందిట. అలాంటిది 24.11.07 తేదీన అతని షిఫ్టులో నలుగురు తల్లులకి కవలలు పుట్టి ఏకంగా తొమ్మిదిమంది పిల్లలకి పురుడు పోసిన రికార్డు స్థాపించాడుట!

## అంతరిక్ష రహస్యాలు

అంతరిక్షంలో అనేక గ్రహాలు తిరుగుతునప్పుడు అవి విచ్చిపోయి ముక్కలయిపోకుండా ఏదో కాస్మిక్‌గ్లూ (భువన మండలాన్ని అతుకుతున్న జిగురు) కాపాడుతోందని శాస్త్రజ్ఞుల అభిప్రాయం. ఆ శక్తి ఏమిటో కనుక్కోవాలని లాస్‌ఏంజిలెస్ భూగర్భ ప్రయోగశాలలో పరిశోధనలు చేస్తున్నారుట.

-తటవర్తి

